## క్లుప్తంగా

### సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

బెజ్జంకి(సిద్దిపేట): సమాజ అభివృద్ధిలో యువతీయువకులు భాగస్వామ్యం కావాలని యువజన సంఘాల మండల అధ్యక్షుడు పోచయ్య పిలుపునిచ్చారు. బెజ్జంకిలో సోమవారం జరిగిన యువజన సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా, ఉపాధి రంగాలలో ఎదగడంతోపాటు తమ గ్రామాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు మధు, రాజ్‌కుమార్, రాజు, కోశాధికారి చెన్నారెడ్డి, నరేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

కొండపాక(గజ్వేల్): ప్రజాసమస్యల పరిష్కారం కోసం తమ వంతుగా కృషి చేస్తామని సర్పంచ్ పాల్కంపల్లి జయంతి పేర్కొన్నారు. కుకునూరుపల్లిలో తాపీమేస్త్రీల సంఘం భవన నిర్మాణానికి సోమవారం రూ.లక్షను సర్పంచ్ భర్త నరేందర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇంద్ల కనకయ్య, సంపత్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### అవార్డు గ్రహీత సన్మానం



బాలబ్రహ్మంను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లిలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిష్య వాస్తు పౌరోహిత కళా ప్రపూర్ణ బిరుదు, నంది అవార్డు గ్రహీత తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్, దేవాలయ పూజారి బుర్గోజు బాలబ్రహ్మాన్ని సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నర్సింహ్మాచారి, కోశాధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ పౌరోహితంలో బాలబ్రహ్మం అవార్డు అందుకొని విశ్వబ్రాహ్మణుల పేరు ప్రతిష్టలు పెంచారన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు సత్యనారాయణ, సుదర్శన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

### వ్యాయామంతో ఆరోగ్యం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వ్యాయామం చేయడం ద్వారా శారీరక, మానసికంగా ఆరోగ్యం ఉండొచ్చని జెడ్పీ చైర్ పర్సన్ రోజా. శర్మ అన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ గంట వ్యాయమం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 6న రంగనాయకసాగర్ ప్రాజెక్టుపై నిర్వహించనున్న హాఫ్ మారథాన్ రన్ వాల్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పొన్నమల్ల సువర్ణ, బూర విజయ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

### పథకాలపై నిర్లక్ష్యం వద్దు



అభివాదం చేస్తున్న నాయకులు

కోహెడ(హుస్నాబాద్): ప్రభుత్వం షెడ్యూల్ కులాలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు అమలులో నిర్లక్ష్యం చేస్తే సహించమని కోహెడ మండల దళితుల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అర్హులకు రాజ్యాంగం కల్పించిన పథకాలను పెండింగ్ లేకుండా నిధులు మంజూరు చేయాలన్నారు. కులవివక్షపై పౌర హక్కుల సదస్సులు గ్రామాలలో ఎప్పటికప్పుడూ నిర్వహించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు శ్రీనివాస్, మహేష్‌బాబు, పవన్‌కుమార్, వెంకటస్వామి, స్వామి, అంజిబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### 'పంట నమోదు తప్పనిసరి'



పంట వివరాలు నమోదు చేసుకుంటున్న ఏఈఓ ప్రవీణ్

రాయపోలు(దుబ్బాక): రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని దౌల్తాబాద్ మండలం మల్లేషంపల్లి ఏఈఓ ప్రవీణ్ తెలిపారు. సోమవారం మల్లేషంపల్లిలో పర్యటించిన ఆయన పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పంటలను నమోదు చేసుకున్నారు. ప్రతి రైతూ తప్పకుండా పంటలు నమోదు చేయించుకోవాలన్నారు.



ప్రాజెక్టులో చేరిన గోదావరి జలాలు



కట్టపై పనులు చేస్తున్న దృశ్యం

# గౌరవెల్లికి జలకళ

**కొనసాగుతున్న కుడి కాలువ తూము షట్టర్ పనులు**

అక్కన్నపేట(హుస్నాబాద్): గోదావరి జలాలు చేరుకోవడంతో గౌరవెల్లి ప్రాజెక్టు కళకళలాడుతోంది. దీంతో ప్రాజెక్టులో సుమారుగా 0.02 టీఎంసీల నీరు నిల్వ ఉండడంతో ఆయా గ్రామాల నుంచి ప్రజలు చూసేందుకు తరలివస్తున్నారు. కట్టపై సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఒకప్పుడు నీరు లేక వెలవెలబోయిన మెట్టప్రాంతంలో గోదావరి జలాలు రాకతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.6లక్షల ఎకరాలకు నీరు చేరుతోంది. ప్రాజెక్టు కట్ట పొడవు 12 కిలోమీటర్లు ఉండగా, కుడి కాలువ తూము షట్టర్ బిగింపు పనులు మాత్రం కొనసాగుతున్నాయి. కొన్ని చిన్నచిన్న పనులు కూడా చేపడుతున్నారు.



కుడి కాలువ తూము షట్టర్ బిగింపు దృశ్యం

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని..

# నేటి నుంచి సైకిల్ యాత్ర



మాట్లాడుతున్న భాస్కర్

చేర్యాల(సిద్దిపేట): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు చేపడుతున్న సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని డివిజన్ కార్యదర్శి సుద్దాల భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో డివిజన్ అధ్యక్షుడు ఆముదాల రంజిత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాస్కర్ ప్రసంగించారు. సైకిల్ యాత్రలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

- 18న చేర్యాలలో ప్రారంభమై మద్దూరు, దూళిమిట్ట మీదుగా నంగునూరుకు.
- 19న నంగునూరులో ప్రారంభమై అక్కన్నపేట మీదుగా హుస్నాబాద్‌కు.
- 20న హుస్నాబాద్‌లో ప్రారంభమై కోహెడ మీదుగా బెజ్జంకికి.
- 21న బెజ్జంకిలో ప్రారంభమై చిన్నకోడూరు, నారాయణరావుపేట, చింతమడక మీదుగా దుబ్బాకకు.
- 22న దుబ్బాకలో ప్రారంభమై మిరుదొడ్డి, అల్వాల, తొగుట మీదుగా దౌల్తాబాద్‌కు.
- 23న దౌల్తాబాద్‌లో ప్రారంభమై రాయపోల్ మీదుగా గజ్వేల్‌కు.
- 24న గజ్వేల్‌లో ప్రారంభమై వర్గల్, ములుగు, జగదేవ్‌పూర్ మీదుగా తీగుల్‌కు.
- 25న తిగుల్‌లో ప్రారంభమై కొమురవెళ్ళి, కొండపాక, తడుకపల్లి మీదుగా సిద్దిపేటకు.
- 26న జిల్లా కేంద్రంలో ముగింపు కార్యక్రమం జరుగుతోందన్నారు. సమావేశంలో డివిజన్ నాయకులు నరేష్, మధు, రాకేష్, సంజు, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## ఆరోగ్య సిద్దిపేటను నిర్మిద్దాం



మాట్లాడుతున్న మున్సిపల్ మాజీచైర్మన్ రాజనర్సు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ, ప్లాస్టిక్ రహితంగా ఉంటూ, ఆరోగ్య సిద్దిపేటను నిర్మిద్దామని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 8వ వార్డులో నడుస్తూ చెత్తను వేరు చెద్దాంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలలోని ప్రజలతో మాట్లాడుతూ అవగాహన కల్పించారు. పట్టణంలో కురుస్తున్న వర్షంతో మురుగు ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాలనీవాసులకు, అధికారులు సూచించారు. మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు అందరం స్వచ్ఛ సిద్దిపేట ఆరోగ్య సిద్దిపేటలో భాగ్య స్వామ్యులమవుదాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, స్థానిక వార్డు సభ్యులు కవిత పాల్గొన్నారు.

### ఈ గుంతతో జాగ్రత్త



దుబ్బాక: బస్‌స్టాండ్ నుంచి హబ్సీపూర్‌కు వెళ్లే ప్రధాన దారిలో సరస్వతీ గ్లోబల్ పాఠశాల ముందు వీధిలో రోడ్డుపై గుంత పడి ప్రమాదకరంగా తయారైంది. వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని 16వ వార్డు వాసులు కోరుతున్నారు.

## సోమవతి అమావాస్య ఎంతో శ్రేష్టం



రావి చెట్టు కింద పూజలు చేస్తున్న భక్తులు

కొండపాక(గజ్వేల్): సోమవతి అమావస్య సర్వోత్కృష్టమైందని దేవీ ఉపాసకులు చెప్పెల హరినాథ శర్మ పేర్కొన్నారు. మండలపరిధిలోని మర్పడ్గలో గల విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో సోమవారం సోమవతి అమావాస్య పురస్కరించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా హరినాథ శర్మ మాట్లాడుతూ, స్త్రీలకు సౌభాగ్యం ప్రసాదించడంలో సోమవతి అమావాస్య ఎంతో శ్రేష్టమైందన్నారు. రావిచెట్టు త్రిమూర్తి స్వరూపమని సోమవతి అమావాస్యన రావిచెట్టు కింద శివకేశవులను పూజించాలని శాస్త్రాలు పేర్కొంటున్నాయని అన్నారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో క్షేత్ర నిర్వాహణ కమిటీ సభ్యుడు మర్యాల రవిందర్, గట్టు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాకటౌన్: ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ముందు నెరవేర్చాలని, నయాపైసా అభివృద్ధి పనులు చేసింది లేదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం దుబ్బాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, గుండెల్లి ఎల్లారెడ్డి, కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ ఆస స్వామి, నాయకులు గన్నె భూంరెడ్డి, పల్లె రామస్వామిగౌడ్, పడాల నరేశ్, దినేష్‌రెడ్డి మాట్లాడారు. ఎంపీ, మంత్రిని విమర్శించడం రఘునందన్‌రావు మానుకోవాలన్నారు.

## భూనిర్వాసితులకు కాంగ్రెస్ అండ



దీక్ష శిబిరంలో సందీప్‌రెడ్డి తదితరులు

వర్గల్(గజ్వేల్): పరిహారం కోసం దీక్ష చేస్తున్న భూనిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ అండగా ఉండి పోరాడుతుందని పార్టీ వర్గల్ మండలాధ్యక్షుడు అట్ల సందీప్ రెడ్డి అన్నారు. ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమల కోసం సేకరించిన భూమికి చట్టబద్ధమైన పరిహారం ఇవ్వాలన్న డిమాండ్‌తో మండలం అవుసులోనిపల్లి వద్ద మాజీ ఎంపీటీసీ యాదయ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్ష సోమవారం 25వ రోజుకు చేరింది. వారికి సంఘీభావం ప్రకటించి, ఆయన, మాజీ ఎంపీపీ మోహన్, నర్సారెడ్డి, గోవర్ధన్‌రెడ్డిలతో కలిసి శిబిరంలో కూర్చున్నారు.

### పీఆర్‌టీయూ మద్దతు

గజ్వేల్: టీఎస్‌సీపీఎస్‌ఈయూ(తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంకల్ప సాధన యాత్రకు గజ్వేల్ పీఆర్‌టీయూ అధ్యక్షుడు వేమారెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, సత్యనారాయణరెడ్డి, మండల నాయకులు శ్రీనివాస్, నాగరాజు తదితరులు మద్దతు ప్రకటించారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో యాత్ర వద్ద చేరుకొని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, రాష్ట్ర నాయకులు మల్లికార్జున్‌ను కలిసి సంఘీభావం ప్రకటించారు.

## బాలసాహిత్యంపై పరిశోధనలు జరగాలి



మాట్లాడుతున్న పరశురాములు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): బాలసాహిత్యంపై పరిశోధనలు జరగాలని బాలసాహితీవేత్త డాక్టర్ వాసరవేణి పరశురాములు అన్నారు. వారి మేధో సంపత్తికి బాలసాహిత్యం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆదివారం సిద్దిపేటలో నిర్వహించిన బాల సాహిత్య సమావేశంలో పరశురాములు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఉన్నతికి బాలసాహిత్యం ఎంతో అవసరమన్నారు. బాలసాహిత్య పుస్తకాల ప్రచురణతో పాటు బాలలకు చేరాలన్నారు. సిద్దిపేట బాలసాహిత్యంలో పేరు పొందిన ప్రాంతమని, బాలకవులు మరింతగా నైతిక విలువలతో కూడిన రచనలతో రాణించాలన్నారు. ఉండ్రాళ్ల రాజేశం, బస్వరాజ్‌కుమార్ పాల్గొన్నారు.



## కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



దుబ్బాకరూరల్: కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న కార్మికులు

చేర్యాల(సిద్దిపేట): జీపీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి కోరారు. సోమవారం శిబిరంలోని కార్మికులకు మద్దతు తెలిపారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలో సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బందికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు సోమవారం సంఘీభావం తెలిపారు. రాష్ట్ర నాయకులు యాదగిరి, నర్సింహ్మారెడ్డి, కలీమోద్దీన్ మాట్లాడారు.

**తొగుటలో...**

తొగుట(దుబ్బాక): జీపీ కార్మికులు సోమవారం భిక్షాటన చేశారు. కార్మిక సంఘం మండలాధ్యక్షుడు శంకర్ ప్రసంగించారు.

**రాయప్రోలులో..**

రాయపోలు(దుబ్బాక): దౌల్తాబాద్‌లోని జీపీ కార్మికులు సోమవారం శివాజీ విగ్రహం వద్ద ధర్నా, రాస్తారోకో చేశారు. అలాగే దౌల్తాబాద్‌లో సర్పంచ్ యాదగిరి ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించారు.

**బెజ్జంకిలో..**

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని బేగంపేట సర్పంచ్ చింతలపెల్లి సంజీవరెడ్డి సోమవారం గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో వీధుల్లో తిరిగి చెత్త సేకరించారు.

సోమవారం బెజ్జంకిలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. అయితే బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రం మద్దతు తెలిపి విరాళం అందజేశారు.

**కొండపాకలో..**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లిలో భిక్షాటన చేస్తూ పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాల్‌నర్సయ్య ప్రసంగించారు.

**ప్రభుత్వం చర్చకు పిలవాలి**

హుస్నాబాద్: జీపీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని హుస్నాబాద్ డివిజన్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.

**మద్దూరులో..**

మద్దూరు(హుస్నాబాద్): సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్‌రెడ్డి ప్రైవేట్ వ్యక్తులతో గ్రామంలో పనులు చేస్తుండగా పంచాయతీ కార్మికులు పనులు అడ్డుకున్నారు. సమ్మెకు మద్దతు తెలిపి, సహకరించాలని కోరారు. సర్పంచ్‌కు వినతి పత్రం అందజేశారు.

**రాస్తారోకో..**

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సోమవారం కార్మికులు రాస్తారోకో చేపట్టారు. అనంతరం కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు వేముగంటి సాయిలు ప్రసంగించారు.

**చిన్నకోడూరులో..**

చిన్నకోడూరు(సిద్దిపేట): సోమవారం చిన్నకోడూరులో భిక్షాటన చేశారు. గ్రామంలో తిరుగుతూ తమను ఆదుకోవాలని నిరసన తెలిపారు.

**వర్గల్‌లో..**

వర్గల్(గజ్వేల్): సీఐటీయూ జిల్లా నాయకుడు వెంకటచారి సోమవారం వర్గల్‌లో సమ్మె శిబిరంలో కూర్చున్నారు. సమ్మెలో చెన్నయ్య, చంద్రం, యాదగిరి, ఎల్లం, కరుణాకర్, నారాయణ పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో..**

మిరుదొడ్డి(దుబ్బాక): సమ్మెలో మండల పరిధిలోని జీపీ కార్మికులు సురేందర్, పర్శరాములు, మహేష్, మైసయ్య, రాజు, నర్సింహులు, చంద్రయ్య, లక్ష్మి, గాలవ్వ, దుర్గవ్వ, రాజు తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి మద్దెల అంజయ్య సంఘీభావం తెలిపారు.

**దుబ్బాక రూరల్‌లో..**

దుబ్బాకరూరల్: కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా నాయకులు భాస్కర్ ప్రసంగించారు.

## ఉపకులాలకు దళితబంధు అమలు చేయాలి

సిద్దిపేటకమాన్: ఎస్సీ 57 ఉప కులాలకు దళిత బంధు పథకం అమలు చేయాలని ఉప కులాల జిల్లా అధ్యక్షుడు దాసు అన్నారు. సోమవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు ప్రవేశపట్టామని చెబుతున్న ప్రభుత్వం, ఉప కులాల వారికి కూడా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సత్యరాజ్, కనకయ్య, కిష్టయ్య, శివలింగం పాల్గొన్నారు.




మండలంలోని పందిల్లలో సోమవారం మిషన్ భగీరథ పైపు లైన్ లీకై తాగునీరు రోడ్డు పాలైంది. స్థానికులు లీకైన విషయాన్ని అధికారులకు సమాచారం అందించగా, సరఫరా నిలిపివేశారు. అప్పటి వరకు రోడ్డుపై నీరు పారడంతో వాహనదారులు ఇబ్బందులుపడ్డారు. - హుస్నాబాద్ రూరల్

## సంక్షిప్త వార్తలు

**◆ వ్యాధుల నివారణపై అవగాహన**

బెజ్జంకి(సిద్దిపేట): బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద సోమవారం ఆరోగ్య అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వినోద్ బాబ్జి మాట్లాడుతూ క్యాన్సర్, కిడ్నీ, బీపీ, షుగర్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్యాధికారి బాబ్జిని సన్మానించారు. కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు, ఏఎన్‌ఎంలు రజిత, అన్నమేరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

**◆ అందరికీ ఒకేసారి 'లక్ష' సాయం చేయండి**



హుస్నాబాద్: రూ.లక్ష సాయం కోసం దరఖాస్తు చేసుకున్న బీసీ కులవృత్తుల వారందరికీ ఒకే దఫాలో రుణం అందించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో 25 వేల మంది బీసీ కులవృత్తుల వారు దరఖాస్తు చేసుకుంటే కేవలం 300 మందికే ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. దఫాల పద్ధతిన కాకుండా అందరికీ ఒకేసారి రూ.లక్ష సాయం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘ నాయకులు పచ్చిమట్ల ప్రకాశ్, పెట్టుబడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**◆ అర్హులకు 'గృహలక్ష్మి' అమలు చేయాలి**



చేర్యాల(సిద్దిపేట): ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం అర్హులైన పేదలందరికీ వర్తింపజేయాలని తెలంగాణ వ్యకాస(వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ డిమాండ్ చేశాడు. సోమవారం స్థానిక కార్యాలయంలో మలిగని ఎల్లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు గడుస్తున్నా గ్రామాల్లో సొంతిళ్లు లేక అనేక మంది పేదలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమావేశంలో తెలంగాణ వ్యకాస జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట్‌మావో, మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు జిడాల చంద్రయ్య, మార్యాల సత్తయ్య, పొన్నమైన సిద్ధులు పాల్గొన్నారు.

**◆ బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలి**

గజ్వేల్‌రూరల్: మాయమాటలతో ప్రజలను మభ్య పెడుతున్న బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వ్యవసాయానికి పెద్దపీట వేశామన్నారు. ఇవాళ రాష్ట్రంలో పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను ప్రకటిస్తూ ప్రజలను మభ్య పెడుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, సుదర్శన్, గణేష్, సమీర్ పాల్గొన్నారు.

**◆ క్రీడాకారులకు సహకరిస్తాం**



కొండపాక(గజ్వేల్): గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని మాజీ ఎంపీపీ అనంతల పద్మ పేర్కొన్నారు. దుద్దెడలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వాలీ బాల్ ప్రాక్టీస్ చేస్తుండగా అందుకు అవసరమైన క్రీడా సామగ్రికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**◆ మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి**

వర్గల్(గజ్వేల్): హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డీబీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. సోమవారం వర్గల్‌లోని ఎస్సీ, బీసీ హాస్టళ్లను సందర్శించారు. అక్కడ వసతుల తీరు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఇబ్బందుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే రూ.62 కాస్మొటిక్ చార్జి, మెస్‌చార్జి సరిపోవడం లేదన్నారు. బీసీ హాస్టల్‌లో బెడ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. గదులలో ఫ్యాన్లు, విద్యుత్ బల్బులు, క్రీడా సామగ్రి తదితర వసతులు సమకూర్చాలని డిమాండ్ చేశారు.

